క్లుప్తంగా

నేడు 'బాబు ష్యూరిటీ-మోసం గ్యారంటీ

చిత్తూరు కార్పొరేషన్: నగరంలో శనివారం బాబు ష్యూరిటీ-మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని స్థానిక 39వ డివిజన్ పీహెచ్‌వాడ అమ్మవారి ఆలయం పక్కన ఉదయం 10 గంటలకు, అనంతరం 20వ డివిజన్ ఇరువారం ఈశ్వరగుడి సమీపంలో నిర్వహించనున్నట్టు వైఎస్సార్‌సీపీ చిత్తూరు నియోజకవర్గ సమన్వయకర్త విజయానందరెడ్డి తెలిపారు.

నేడు కృష్ణాష్టమి వేడుకలు

చిత్తూరు రూరల్ (కాణిపాకం): చిత్తూరులోని పలు ఆలయాలు కృష్ణాష్టమి వేడుకలకు సిద్ధమయ్యాయి. గిరింపేట, చర్చివీధి, హైరోడ్డు, కన్నికాపురం తదితర ప్రాంతాల్లో శ్రీకృష్ణ ఆలయాలు విద్యుద్దీపాల అలంకరణలో ముస్తాబయ్యాయి. శనివారం ఉదయం నుంచి రాత్రి వరకు ఆలయాల్లో విశేష పూజలు, అలాగే సాంస్కృతిక కార్యక్రమాలు, నాటకాల ప్రదర్శన ఉంటాయని ఆలయ నిర్వాహకులు తెలియజేశారు.

నేడు గోపూజ

కాణిపాకం: శ్రీకృష్ణాష్టమి పురస్కరించుకుని కాణిపాక శ్రీవరసిద్ధి వినాయకస్వామి దేవస్థానంలో శనివారం ఉదయం 9 నుంచి 10 గంటల వరకు గోపూజ నిర్వహిస్తున్నట్లు ఈఓ పెంచల కిషోర్ తెలిపారు.

నేటి నుంచి బంగారుపాళెంలో..

బంగారుపాళెం: బంగారుపాళెంలో శనివారం శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు బాలాజి, ధనుంజయ తెలిపారు. ప్రబోధ సేవాసమితి-ఇందూ జ్ఞాన వేదిక ఆధ్వర్యంలో శ్రీకృష్ణుడికి ప్రత్యేక పూజలు చేస్తామని, స్థానిక రాజావీధిలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపంలో 16వ తేది శనివారం నుంచి 20వ తేది వరకు ఉదయం, సాయంత్రం ప్రత్యేక పూజలు, గీతాలాపన, భజన కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు చెప్పారు. 20వ తేది బుధవారం మధ్యాహ్నం శ్రీకృషభగవానుడి ఉత్సవ మూర్తిని ఊరేగిస్తామన్నారు.

నేడు ఆడి కృత్తిక

చిత్తూరు రూరల్ (కాణిపాకం): చిత్తూరులోని చెంగల్రాయ కొండపై ఉన్న శ్రీ సుబ్రమణ్యస్వామి దేవస్థానంలో శనివారం ఆడికృత్తిక ఉత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్టు ఆలయ అర్చకులు తెలిపారు. ఉదయం స్వామికి అభిషేక పూజలు, రాత్రి వరకు స్వామి దర్శన సేవలు ఉంటాయన్నారు. భక్తుల రద్దీ దృష్ట్యా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాన్నారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలతో శోభాయమానంగా తీర్చిదిద్దారు.

భక్తిప్రపత్తులతో భరణి

చిత్తూరు రూరల్ (కాణిపాకం): చిత్తూరు నగరం చెంగల్రాయ కొండపై ఉన్న శ్రీ సుబ్రమణ్యస్వామి దేవస్థానంలో శనివారం భరణిని భక్తి ప్రపత్తులతో నిర్వహించారు. మూల స్థానంలోని స్వామి వారిని విశేషంగా అలంకరించారు. భక్తులు కావళ్లతో వచ్చి మొక్కులు చెల్లించారు. పలువురు భక్తులు కావళ్లతో తమిళనాడు రాష్ట్రం వళ్లిమలై, తిరుత్తణిలోని సుబ్రమణ్యస్వామి సన్నిధికి బయలుదేరారు. అలాగే చిత్తూరు మండలం చెర్లోపల్లెలో నెమలికొండలోని శ్రీసుబ్రమణ్యస్వామి దేవస్థానంలో కూడా భరణి పూజలు వైభవంగా జరిగాయి. భక్తులు రాకతో ఆలయాలు హరోం హర నామ స్మరణతో మార్మోగాయి.

చిత్తూరు న్యాయస్థానాల సముదాయంలో జెండా వందనం చేస్తున్న జిల్లా జడ్జి అరుణ సారిక



-క్యాంపు కార్యాలయంలో ఎస్పీ పతాక ఆవిష్కరణ



చిత్తూరు కార్పొరేషన్: కారుణ్య నియమాక పత్రాలు ఇస్తున్న జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు



జెండా ఊంచా రహే హమారా..!

చిత్తూరు కార్పొరేషన్: 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు. జాతీయ పతాకం ఎగరవేసి గౌరవ వందనం సమర్పించారు. జెడ్పీ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి చైర్మన్ శ్రీనివాసులు, సీఈఓ రవికుమార్ నాయుడు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. త్యాగధనుల స్ఫూర్తితో ముందుకుపోవాలన్నారు. అనంతరం ఇద్దరికి జూనియర్ సహాయకులుగా, ఐదుగురికి టైపిస్టులుగా కారుణ్య నియామక పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఈఓ వెంకటనారాయణ, పీఆర్ ఎస్ఈ చంద్రశేఖర్‌రెడ్డి, జెడ్పీటీసీలు బాబునాయుడు, భారతి, నాయకులు మధు తదితరులు పాల్గొన్నారు. జిల్లా రిజిస్ట్రేషన్ కార్యాలయంలో జిల్లా రిజిస్ట్రార్ రమణమూర్తి, ట్రాన్స్‌కో కార్యాలయంలో ఎస్ఈ ఇస్మాయిల్ అహ్మద్ జెండావందనం చేశారు.



తవణంపల్లె ఎంపీడీఓ కార్యాలయంలో..



యాదమరి: జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీడీఓ వేణు



యాదమరిలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు



గుడిపాల : వసంతాపురం సచివాలయం వద్ద

అనంతరం విధి నిర్వహణలో ప్రతిభ చాటిన డీఈలు ఆనంద్, చంద్రబాబు, శ్రీనివాసులు, రవి, మాధవరావుతో పాటు పలువురు ఉద్యోగులకు అవార్డులు అందజేశారు. నగరంలో సీపీఐ జిల్లా కార్యదర్శి నాగరాజన్, బీజేపీ కార్యాలయంలో నాయకులు జగదీశ్వరనాయుడు, శ్రీనివాసులు జెండావందనం చేశారు. కార్యక్రమంలో నాయకులు సత్య, రామభద్ర, గోకుల్, షణ్ముగం తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ కార్యాలయంలో..

వైఎస్సార్ సీపీ జిల్లా కార్యాలయంలో ఆ పార్టీ చిత్తూరు నియోజకవర్గ సమన్వయకర్త విజయానందరెడ్డి జెండా వందనం చేసి మాట్లాడారు. నగర పార్టీ అధ్యక్షుడు కేపీ శ్రీధర్, మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాయత్రీదేవి, మొదలియార్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు జ్ఞానజగదీష్, చిత్తూరు రూరల్ పార్టీ అధ్యక్షుడు జయపాల్, గుడిపాల అధ్యక్షుడు ప్రకాష్, జెడ్పీటీసీ బాబునాయుడు, నాయకులు, ప్రజాప్రతినిధులు మధుసూదన్, త్యాగ, అమర్‌నాథ్‌రెడ్డి, సంపత్, మధురెడ్డి, కృష్ణారెడ్డి, చాన్‌బాషా, రాంగణేష్, జయగణేష్, మనోహర్ రెడ్డి, శిరీష్‌రెడ్డి, మనోజ్‌రెడ్డి, భాగ్యలక్ష్మి, ప్రతిమారెడ్డి, హరిషారెడ్డి, కౌసర్ తదితరులు పాల్గొన్నారు.

కోర్టు, ఎస్పీ, ఎక్సైజ్, మున్సిపల్ కార్యాలయాల్లో..

చిత్తూరు అర్బన్/ చిత్తూరు లీగల్: జిల్లా న్యాయస్థానాల సముదాయంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణ సారిక జాతీయ పతాకం ఎగురవేశారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు శంకర నాయుడు, పలువురు న్యాయమూర్తులు, న్యాయవాదులు పాల్గొన్నారు. మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మేయర్ అముద, ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్, ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, కమిషనర్ నరసింహ ప్రసాద్ జాతీయ పతాక ఆవిష్కరణలో పాల్గొన్నారు. ఉత్తమ పనితీరు కనబరచిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందచేశారు. చిత్తూరు ఎస్పీ మణికంఠ స్థానిక క్యాంపు కార్యాలయంలో, జిల్లా ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ విజయశేఖర్ జెండా ఎగురవేశారు.

గుడిపాలలో..

గుడిపాల: తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీఓ శిరీష, సింగిల్‌విండో చైర్మన్ ప్రతాప్‌నాయుడు, ఎంఈఓ హసన్‌బాషా, ఎస్ఐ రామ్మోహన్, పీహెచ్‌సీ డాక్టర్ సంధ్య తమ కార్యాలయాల వద్ద జాతీయ పతాకాలు ఎగురవేశారు. అలాగే సచివాలయాలు, స్కూళ్లలోనూ ఘనంగా వేడుకలు నిర్వహించారు. హెచ్‌ఎంలు, సర్పంచ్‌లు, టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.



చిత్తూరు రూరల్: డీసీసీబీ కార్యాలయంలో..



చిత్తూరు కార్పొరేషన్: జెండావందనం చేస్తున్న విజయానందరెడ్డి నాయకులు

పూతలపట్టులో..

పూతలపట్టు(యాదమరి): పూతలపట్టు మండల కేంద్రంలోని తహసీల్దార్, మండల పరిషత్, పోలీసు స్టేషన్, ప్రభుత్వాసుపత్రి, ఎంఈఓ, ఏఓ, ఎంఈఓ కార్యాలయాలతోపాటు మండల వ్యాప్తంగా ప్రభుత్వ స్కూళ్లు, ప్రైవేటు విద్యాసంస్థలు, కాలేజీలు, సచివాలయాల్లో జాతీయ పతాకం ఎగురవేసి వేడుకలు నిర్వహించారు.

ఐరాలలో..

ఐరాల: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మోహన్ జాతీయపతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం చేసి మాట్లాడారు. తమ కార్యాలయాల్లో తహసీల్దార్ లోకేశ్వరి, పీహెచ్‌సీలో వైద్యాధికారి రెడ్డెప్ప, ఏఓ కార్యాలయంలో వరలక్ష్మి జాతీయ జెండా ఆవిష్కరించి వందనం చేశారు. అలాగే చిన్నవెంకటంపల్లె ప్రాథమిక పాఠశాలలో చిన్నారుల సమరయోధుల వేషధారణ ఆకట్టుకుంది. కాణిపాకం జెడ్పీ హైస్కూల్‌తో ఎమ్మెల్యే మురళీమోహన్ జాతీయ జెండా ఆవిష్కరించి వందనం చేశారు. విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు.

బంగారుపాళెంలో..

బంగారుపాళెం: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అమరావతి, ఆయా కార్యాలయాల వద్ద తహసీల్దార్ బాబురాజేంద్రప్రసాద్, ఎంఈఓ నాగేశ్వర్‌రావు, సీఐ శ్రీనివాసులు, డాక్టర్ శిరీష, తుంబకుప్పం పీహెచ్‌సీలో వైద్యాధికారి డాక్టర్ లోహిత్ చెంగల్‌రాయన్, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ వందన త్రిపాఠి, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం రాజేంద్రన్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. విద్యార్థులు దేశనాయకుల వేషధారణలో ఆకట్టుకున్నారు. వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, పంచాయతీ కార్యాలయాలు, గ్రామ సచివాలయాలలోనూ వేడుకలు నిర్వహించారు. ఆయాత శాఖల అధికారులు, గ్రామ కార్యదర్శులు, టీచర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

తవణంపల్లెలో..

తవణంపల్లె: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ప్రతాప్ సుందర్‌రాయల్ రెడ్డి, జెడ్పీటీసీ సభ్యులు భారతి, ఎంపీడీఓ హరిప్రసాద్‌రెడ్డి, జాతీయ జెండా ఆవిష్కరించారు. మహాత్మాగాంధీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూజలు చేసి నివాళులర్పించారు. ఆయా కార్యాలయాల్లో తహసీల్దార్ సుధాకర్, ఎస్ఐ చిరంజీవి, పీహెచ్‌సీ డాక్టర్ ప్రియాంక, డాక్టర్ మోహన్‌వేలు, డాక్టర్ కేశవనారాయణ, వ్యవసాయాధికారి ప్రవీణ్, తవణంపల్లె, గాజులపల్లె వెటర్నరీ హాస్పిటల్లో డాక్టర్ శ్రీధర్. డాక్టర్ లావణ్య జాతీయ జెండా ఆవిష్కరించారు. సచివాలయాల్లో వేడుకలు నిర్వహించారు. దిగువ మొదలపల్లె అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారి కుసుమ జాతీయ జెండా దుస్తులు ధరించి జెండాతో ఆకట్టుకుంది.

యాదమరిలో..

యాదమరి: తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ పార్థసారథి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ వేణు, ఏపీఓ సంధ్యారాణి, పోలీస్ స్టేషన్లో ఎస్ఐ ఈశ్వర్, ఎంఈఆర్‌సీలో ఎంఈఓలు రుక్మిణి, ప్రసాద్, పీహెచ్‌సీలో డాక్టర్ అనిల్‌కుమార్, కె.గొల్లపల్లె పాఠశాలలో హెచ్‌ఎం లలిత, టీచర్లు కనకాచారి, మదన్‌మోహన్ జాతీయ పతకాలను ఆవిష్కరించారు.స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నేతలు, అధికారులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

హర్ ఘర్ తిరంగా ర్యాలీ

యాదమరిలోని ఓ ప్రైవేటు పాఠశాల విద్యార్థులు 150 అడుగుల మువ్వెన్నెల త్రివర్ణ పతాకంతో పురవీధుల్లో హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో ఆకట్టుకున్నారు.

రెపరెపలాడిన జాతీయ జెండా

చిత్తూరు రూరల్ (కాణిపాకం): చిత్తూరు మండల పరిషత్ కార్యాలయంలో జెడ్పీటీసీ సభ్యుడు ఎంఎస్ బాబు నాయుడు జాతీయ పతాకం ఎగుర వేసి గౌరవ వందనం సమర్పించారు. ఎంఈఓ సెల్వరాజ్, వైస్ ఎంపీపీ జయరాం, ఎంపీటీసీ ప్రతిమారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు సంపత్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు. అలాగే డీసీసీబీ కార్యాలయంలో మహాత్ముని చిత్రపటానికి నివాళులర్పించారు. చైర్మన్ రాజశేఖర్‌రెడ్డి, సీఈఓ శంకర్‌బాబు, అసిస్టెంట్ సీఈఓ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

కాణిపాకంలో..

కాణిపాకం: కాణిపాకంలోని శ్రీవరసిద్ధి వినాయక స్వామి దేవస్థానంలో ఆలయ ఈఓ పెంచల కిషోర్ తన కార్యాలయం వద్ద జాతీయ జెండా ఎగురవేశారు. మహాత్ముని చిత్రపటానికి పూజలు చేశారు. స్వీట్లు, ప్రసాదం పంచిపెట్టారు. కార్యక్రమంలో డీఈఓ సాగర్‌బాబు, ఏఈఓలు క్రిష్ణారెడ్డి, రవీంద్రబాబు, సిబ్బంది పాల్గొన్నారు.



కాణిపాకంలో మహాత్ముని చిత్రపటానికి పూజలు చేస్తున్న ఈఓ



చిత్తూరు కార్పొరేషన్: డీఈ ఆనంద్‌కు అవార్డును ఇస్తున్న ఎస్ఈ ఇస్మాయిల్ అహ్మద్



చిత్తూరు కార్పొరేషన్ కార్యాలయంలో కార్మికులను సన్మానిస్తున్న మేయర్, ఎంపీ, ఎమ్మెల్యే కమిషనర్ తదితరులు



గుడిపాల: తహసీల్దార్ కార్యాలయం వద్ద..



గుడిపాల: స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో విద్యార్థులు



ఐరాల : మండల పరిషత్ కార్యాలయంలో..



ఐరాల: చిన్నవెంకటంపల్లె ప్రాథమిక పాఠశాలలో..



బంగారుపాళెం: తహసీల్దార్ కార్యాలయం వద్ద..

ఉత్తమ సేవలకు ప్రశంసా పత్రాలు

చిత్తూరు కలెక్టరేట్ : భారతదేశ 79 వ స్వాతంత్ర్య దినోత్సవం శుక్రవారం స్థానిక పోలీస్ పరేడ్ మైదానంలో ఘనంగా నిర్వహించారు. వివిధ శాఖల్లో ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, కలెక్టర్ సుమిత్ కుమార్ గాంధీ, ఎస్పీ మణికంఠ చందోలు ప్రశంసాపత్రాలను అందజేశారు.



హరికృష్ణ, డీటీ, కలెక్టరేట్



సోనియా, డీటీ, కలెక్టరేట్



కిరణ్‌కుమార్, డీటీ, కలెక్టరేట్



శశికళ, ఎస్ఏ, కలెక్టరేట్



పుష్పలత, ఎస్ఏ, కలెక్టరేట్



హరిత, జేఏ, కలెక్టరేట్



హర్షకిరణ్, జేఏ, కలెక్టరేట్



ఆనందకుమార్, టైపిస్ట్, కలెక్టరేట్



మంజుల, టైపిస్ట్, కలెక్టరేట్



ప్రకాష్, జేసీ పేషి



రూప్‌కుమార్, జేసీ పేషి



చిన్నస్వామి, జేసీ పేషి



మోహిత్ కుమార్, ప్రొటోకాల్, కలెక్టరేట్



శాంతకుమారి, ఓఎస్, కలెక్టరేట్



దినేష్, ఏఎస్, కలెక్టరేట్



సాయిప్రశాంతి, డీఈఓ ఆఫీస్



గోపాల్, డీఈఓ ఆఫీస్



చైతన్య, డీఈఓ ఆఫీస్



ఇన్బనాథన్, తహసీల్దార్, పలమనేరు

సౌందరాజన్, ఏఎస్ఓ

హమీద్‌బాషా, ఆర్డీఓ సీసీ

మమత, పశుసంవర్ధకశాఖ

జగదీష్, ఈఈ, ట్రాన్స్‌కో

శేషాద్రిరెడ్డి, డీఈఈ, ట్రాన్స్‌కో

మోహన్‌శెట్టి, ఏఈ, ట్రాన్స్‌కో

బాబురెడ్డి, ఏఈఓ, జీసీ కార్పొరేషన్

వెంకటేశులు, ఓఎస్, సీపీఓ ఆఫీస్

రెడ్డెప్ప, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్



తిలక్, ఐఅండ్‌పీఆర్

బాలసుబ్రహ్మణ్యంరాజు, ఇంటర్ కాలేజ్ ప్రిన్సిపల్

జాఫర్, మైనారిటీ కార్పొరేషన్

వెంకట వరప్రసాద్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ

రఫిక్ అహ్మద్, రెజ్లింగ్ కోచ్, చిత్తూరు

చంద్రశేఖర్, గుడిపాల పీహెచ్‌సీ

పోలీస్ సేవా పురస్కార గ్రహీతలు



మునిరత్నం, హెడ్‌కానిస్టేబుల్ , మహబూబ్‌బాషా, డీఎస్పీ, మనోహర్, సీఐ, షేక్ నియామతుల్లా, హెడ్‌కానిస్టేబుల్

కల్యాణం..కమనీయం



చౌడేపల్లె: స్థానిక బజారు వీధిలోని అభీష్టద మృత్యుంజయేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం శ్రీవల్లీ దేవసేన సమేత షణ్ముఖ సుబ్రమణ్యస్వామికి కల్యాణోత్సవం కనుల పండువలా నిర్వహించారు. ప్రధాన అర్చకులు రాజశేఖర దీక్షితులు, మహేష్ స్వామి ఆధ్వర్యంలో స్వామివారి ఉత్సవమూర్తులను విశేషంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. అనంతరం శాస్త్రోక్తంగా కల్యాణం తంతు ముగించారు. వివిధ గ్రామాల నుంచి భక్తులు తరలివచ్చి కల్యాణాన్ని తిలకించారు.

భరణి కావళ్ల చెల్లింపు

పలువురు భక్తులు స్వామి వారికి భరణి కావళ్లు సమర్పించారు. కొందరు నాలుక, నోటిలో త్రిశూలం గుచ్చుకుని మొక్కులు చెల్లించారు.

పుంగనూరులో..

పుంగనూరు : పట్టణానికి చెందిన పలువురు సుబ్రమణ్యస్వామి భక్తులు శుక్రవారం భరణి కావళ్లు తీసుకుని ఊరేగింపుగా తమిళనాడులోని తిరుత్తణి సుబ్రమణ్యస్వామికి సమర్పించడానికి తరలివెళ్లారు.

జనరల్ నాలెడ్జ్ టెస్ట్ పోటీలు

చిత్తూరు రూరల్ (కాణిపాకం): చిత్తూరులోని రెవెన్యూ భవన్‌లో శుక్రవారం ప్రజాహిత సేవా సంస్థ ఆధ్వర్యంలో జనరల్ నాలెడ్జ్ టెస్ట్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు చిత్తూరు నలుమూలల నుంచి పదుల సంఖ్యలో విద్యార్థులు హాజరయ్యారు. ప్రతిభ కనబరచిన విద్యార్థులకు నిర్వాహకులు రాజరత్నంరెడ్డి బహుమతులు ప్రదానం చేశారు.

కళకళలాడుతున్న వేరుశనగ పంట

తవణంపల్లె: మండలంలో వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు వేరుశనగ పంట కళకళలాడుతోంది. మండలంలో గత సంవత్సరం కంటే వేరుశనగ సాగుబడి తగ్గింది. అదునుకు వర్షాలు కురవకపోవడంతో వేరుశనగ విత్తనాలు విత్తడం ఆలస్యమైంది. దీనితో వేరుశనగ దిగుబడి తగ్గింది. మండలంలో ప్రస్తుతం 230 ఎకరాల్లో వేరుశనగ పంట కళలాడుతోంది. రైతులు వేరుశనగ పంటలో కలుపు తీయడానికి సమాయత్తమవుతున్నారు. భూమిలో తేమశాతం అధికంగా ఉండడంతో పంటలో కలుపు ఏపుగా పెరుగుతోంది.

ఎంపీ లేకుండానే కార్యక్రమం నిర్వహణ

పలమనేరు : పట్టణంలోని ఏరియా ఆస్పత్రిలో ఆక్సిజన్ సదుపాయం ఉన్నా పైపులైన్లు లేవని సాక్షి దినపత్రికలో కథనం ప్రచురించడం విదితమే. దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్ చొరవ తీసుకుని కాంట్రాక్టర్లతో మాట్లాడి పనులు చేయించారు. బెడ్లకు ఆక్సిజన్ సౌకర్యాన్ని ప్రారంభించే కార్యక్రమానికి శుక్రవారం పూనుకున్నారు. ఎంపీ దుగ్గిమెళ్ల ప్రసాద్ రాకనే ఎమ్మెల్యే అమరనాథరెడ్డి ప్రారంభించేశారు. ఆ తర్వాత ఎంపీ వచ్చారు. ఎంపీ ఏమీ మాట్లాడలేక కార్యక్రమంలో పాలు పంచుకోవాల్సి వచ్చింది. కూటమి ప్రభుత్వంలో ఎస్సీ, ఎస్టీలకు ప్రాధాన్యం లేదనడానికి ఈ సంఘటనే నిదర్శనమని ఆయా సంఘాల నాయకులు ఒకింత అసంతృప్తి వ్యక్తం చేశారు.